జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ఆదివారం | 16-3-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 276 పేజీలు: 4 వెల: రూ.7

# రెప్ప పాటులో.. ఘోరం








- లారీ ఢీకొట్టి కారు పల్టీ, ఆపై బైక్‌ను ఢీ
- బుడుమూరు జాతీయ రహదారిపై ప్రమాదం
- అక్కడికక్కడే నలుగురు మృతి
- ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు దుర్మరణం
- తల్లి, కుమారుడు, అల్లుడు మృతి
- ప్రాణాలతో బయటపడిన తాత మనవరాలు
- బొద్దూరుకు చెందిన బైకిస్టు మృతి
- పెద్దలోగిడి, బొద్దూరులో విషాద ఛాయలు











**శ్రీకాకుళం క్రైం, మార్చి 15 (వార్త):** జాతీయ రహదారి రక్తసిక్తమైంది. రెప్పపాటులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. ఓ లారీ మృత్యువు రూపంలో కబళించింది. మృతుల్లో ముగ్గురిది పాతపట్నం మండలం పెద్ద లోగిడి కాగా, మరొకరు సంతకవిటి మండలం బొద్దూరు గ్రామానికి చెందిన వ్యక్తి. ఈ ఘటనపై లావేరు మండలం బుడుమూరు జాతీయ రహదారిపై శనివారం చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబికులు అందించిన వివరాలిలా ఉన్నాయి. దువ్వారి లక్ష్మీపతి స్వగ్రామం పెద్ద లోగిడి. విశాఖ పట్నంలో ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తు అక్కడే ఉంటున్నారు. గ్రామంలో వివాహం ఉండడంతో స్వగ్రామానికి వచ్చిన లక్ష్మీపతి ఆ కార్యక్రమానికి హాజరైన తరువాత తల్లిదండ్రులు కాళిదాసు , మీనమ్మ , వారి అల్లుడు భాస్కరరావు, మనవరాలు కుసుమలతో కలిసి శనివారం విశాఖపట్నం బయలు దేరారు. మృతుడు లక్ష్మీపతి సోదరుడు ఖగేష్ కుమారుడి పుట్టిన రోజు వేడుకలు విశాఖలో ఉండడంతో వారంతా పెద్ద లోగిడినుంచి బయలు దేరారు. లావేరు మండలం బుడుమూరు జాతీయ రహదారి వద్ద లారీ ఓవర్ టేక్ చేసిన సందర్భంగా వెనుక నుంచి కారుకు బలంగా ఢీ కొట్టింది. ఈ కారు ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న దువ్వారి లక్ష్మీపతి (31) ఈయన తల్లి దువ్వారి మీనమ్మ (50), బావ ఉగ్రపల్లి భాస్కరరావు (47) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కాళిదాసు, ఆయన మనవరాలు కుసుమ గాయాలతో బయటపడ్డారు. వారిద్దరిని 108లో శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. ఈ ప్రమాదం తెలిసిన వెంటనే పోలీసులు పెద్ద లోగిడి గ్రామంలో కుటుంబికులకు సమాచారం అందజేశారు. కాగా, కారు ఢీ కొట్టిన ప్రమాదంలో బైకిస్టు సైతం మృతి చెందడంతో వారి స్వగ్రామమైన బొద్దూరులో విషాదం నెలకొంది. ఆ గ్రామానికి చెందిన తోలాపి శంకరరావు రణస్థలం సమీపంలో బీరు ఫ్యాక్టరీలో పనిచేస్తున్నాడు. విధులకు వెళ్తుండగా కారు ఢీకొనగా శంకరరావు అక్కడికక్కడే మృతి చెందాడు. భర్త రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో భార్య కన్నీరు మున్నీరవుతుంది. లావేరు ఎస్ఐ జి.లక్ష్మణ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పదో తరగతి విద్యార్థులకు అట్టలు, పెన్నుల పంపిణీ

**వంగర, మార్చి 15(వార్త):** వంగర హై స్కూల్లో పరీక్షలు రాయనున్న విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేసినట్లు హైస్కూల్ హెచ్ఎం రమణమ్మ తెలిపారు.శనివారం వంగర జన హిత స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో బూరి సురేష్ ఇంజినీర్ సహకారంతో వంగరహై స్కూల్ కుచెందిన 90 మంది పరీక్షల వ్రాసే టెన్త్ క్లాస్ విద్యార్థులకు హై స్కూల్ హెచ్ ఎం ముద్దాడ రమణమ్మ చేతులు మీదు గా ఉచితంగాపెన్నులు,ప్లాంక్ లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం ముద్దాడ రమణమ్మ, రాష్ట్ర అవార్డు గ్రహీత ఇంగ్లీష్ ఉపాధ్యాయులు జయ కృష్ణజన హిత స్వచ్ఛంధసేవా సంస్థ కార్యదర్శికాంబోతులు రవి,ఉపాధ్యాయులు, టెన్త్ క్లాస్ విద్యార్థులు ఉన్నారు.



# జీడి రంగాలు ఏకతాటిపైకొస్తేనే అభివృద్ధి

**-కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**

**-పీసీఎంఏ అధ్యక్ష, కార్యదర్శులుగా**

**మల్లా శ్రీను, టంకాల రవిశంకర్ గుప్త**



**పలాస, మార్చి 15(వార్త):** జీడి పిక్కలు పండించే రైతులు, జీడిపప్పు ఉత్పద్దారులు, జీడి పరిశ్రమలో పనిచేసే మొదలగు రంగాలు ఒకే తాటిపై తీసుకొస్తే అభివృద్ధి చెందుతుందని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చం నాయుడు, పలాస ఎమ్మెల్యే గౌత శిరీష లు పేర్కొన్నారు. పలాస కాజ్యూ మ్యానుఫ్యాక్చరింగ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగా మల్లా శ్రీనివాసరావు, టంకాల రవి శంకర్ గుప్త, కోశాధికారిగా మల్ల సంతోష్ కుమార్ లు నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. శనివారం స్థానిక ఓ ప్రైవేటు కళ్యాణ మండపం లో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు, పలాస ఎమ్మెల్యే గౌత శిరీష ఆధ్వర్యంలో ప్రమాణస్వీకార మహెూత్సవం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలాస అంటే ప్రపంచ దేశాల నలుమూలలోనూ తెల్ల బంగారంగా పేరు ప్రఖ్యాతలుగాంచిన జీడిపప్పు గుర్తుకొస్తుందని అన్నారు. పలాస నుంచి తిరుపతి లడ్డు ప్రసాదానికి జీడిపప్పు వెళ్లడం మనందరి అదృష్టమని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పలాస జీడి పరిశ్రమ దారులకు ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయ సహకారాలు అందలేదని పాలనే మరుగున పడిపోతే వారి అభివృద్ధి ఏమి చేస్తారని అన్నారు. ప్రస్తుతం జీడి పరిశ్రమలన్నీ ఒకే చోట ఉన్నట్టుగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఏదేమైనా వ్యాపారస్తులు బాగుంటే పరిశ్రమలు, తద్వారా కార్మికులు వ్యవస్థలు బాగుపడతాయని అన్నారు. కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ ఎయిర్పోర్టుపై ప్రజలకు ఎటువంటి అపోహాలు వద్దని అందరి సమ్మతంతోనే అందరు సహాయ సహకారాలతోనే ఎయిర్పోర్ట్ నిర్మాణం జరుగుతుందని అన్నారు. మన జిల్లాకు అందులో పలాస నియోజకవర్గంలో ఏర్పోర్ట్ రావడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని ఈ ప్రాంతమంతా వ్యాపార అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్గో ఎయిర్పోర్ట్ వస్తే వ్యాపార లావాదేవీలు ఎక్స్పోర్ట్, ఇంపార్టెంట్ ఎక్కువగా కొనసాగుతుందని తద్వారా కార్మికులు, నిరుద్యోగులు ఉపాధి పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలాస నియోజకవర్గం టిడిపి సమన్వయకర్త వెంకన్న చౌదరి, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి శాసనపురిమురళి, టిడిపి నాయకులు పీరుకట్ల విట్టల్, సప్ప నవీన్, బడ్డ నాగరాజు, మల్లా భార్గవ్, పిసిఎంఏ సభ్యులు తంగుడు వీర్రాజు, మల్లా భాస్కరరావు, పెద్ద సంఖ్యలో టిడిపి కార్యకర్తలు, పిసిఎంఏ ప్రతినిధులు పాల్గొన్నారు.



## పుల్లాజీపేటలో సీసీ రోడ్లకు శంకుస్థాపన

**పొందూరు, మార్చి 15(వార్త):** పొందూరు మండల పరిధిలోని పుల్లాజీపేట గ్రామానికి ఎట్టకేలకు మోక్షం కలిగింది. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎంతమంది నాయకులు మారినా దళ్లిపేట పంచాయితీ లోని పుల్లాజీపేట గ్రామం లోని రహదారులకు మోక్ష%శీ% కలగడం లేదు. ఊరిలోని ఏ వీధి చూసినా సీసీ రోడ్డు లు కాలువలు లేక గ్రామం కంపుకొడుతుంది. ఎంత మంది సర్పంచ్ లు. మారినా ఎన్ని ప్రభుత్వాలు మారినా ఫలితం సూన్యం. మండలం లోని చుట్టు ప్రక్క గ్రామాలు చూడ చక్కని విధంగా సర్వాంగ సుందరం గా కనిపిస్తుంటే పుల్లాజీపేట లోని రహదాలు మాత్రం నడవలేని స్థితిలో కంపుకొడుతున్నాయి. ఏ వీధికి కాలువలు లేక కనీస వాడుక నీరు రోడ్డు మీదే వాడుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికయినా నాయకులు కార్యకర్తలు గ్రామం పై దృష్టి పెట్టి రహదారులపై చొరవ తీసుకోవడం శుభపరిణామమని పుల్లాజీపేట గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ బడి రఘురాంరెడ్డి. వాకముళ్లు కాంతారావు. పొట్నూరు తిరుపతిరావు.వండాన గోవిందరాజు. మరియు ఇతర గ్రామస్థులు పాల్గొన్నారు.

## వడ్డి శంకరరావు కుటుంబానికి పలువురి పరామర్శ



**మందస, మార్చి 15(వార్త):** మందస పట్టణంలోని కరణం వీధికి చెందిన వడ్డి రామకృష్ణ కుటుంబానికి పలువురు పరామర్శించారు. రామకృష్ణ తండ్రి వడ్డి శంకరరావు ఇటీవల మరణించారు. శంకరరావు వ్యాపారవేత్తగా మంచి పేరుండడంతో ఆయనకు కుమారుడు రామకృష్ణను పలువురు పరామర్శించి, సానుభూతి తెలిపారు. రాజకీయ నాయకులు, ఉద్యోగులు, రైతు నాయకులు శంకరరావు చిత్రపటం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో స్వర్గీయ శంకరరావు భార్య కస్తూరి, కుమారుడు రామకృష్ణ, కోడలు పుష్పవతి, డి.అరుణ-డి.నరేంద్ర, బి.లక్ష్మి-బి.లక్ష్మీనారాయణ, ఎం.సునీత-ఎం.మాధవరావు, బి.శోభారాణి-బి.శ్రీనివాసరావు, టి.రోజా-దైవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు దాతల ఉదారత







**మందస, మార్చి 15(వార్త):** దాతృత్వం స్వభావం కలిగిన సంస్థల ప్రతినిథులు, వ్యక్తులు ఉదారత చూపారు. పదవ తరగతి రాయబోయే విద్యార్థులు అట్టలు, పెన్నులు, పెన్సిళ్లు, షార్పనర్లు, స్కేళ్లు, రబ్బర్లు అందజేశారు. గుడారిరాజమణిపురం, లొహరిబంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు హరిపురంనకు చెందిన లయన్స్ క్లబ్ ప్రతినిథులు బైరిశెట్టి గున్నయ్య, వైఎస్ఎన్ఎ మూర్తి, లక్ష్మణరావు, పుల్లా వాసు అందజేశారు. అంబుగాం జడ్పీహెచ్స్కూలు విద్యార్థులకు వే టు సక్సెస సంస్థ చీడిపల్లి దామోధర్ ఆధ్వర్యంలో హెచ్ఎం సీతమ్మ చేతుల మీదుగా అందజేశారు. కస్తూరిభాగాంధీ బాలికా విద్యాలయంలో ఎస్ఎంసీ ఛైర్మన్ సాప రామారావు 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలకు కావాల్సిన వస్తువులను ప్రిన్సిపల్ ఆర్.వాసంతి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలి



**ఇచ్ఛాపురం, మార్చి 15(వార్త):** మండల స్థాయిలో సమన్వయ సమావేశం ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ పైన కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించింది. మండలం స్థాయిలో వ్యవసాయశాఖ, వెలుగు ప్రకృతి వ్యవసాయం సిబ్బంది కి కన్వర్జెన్సీ మీటింగ్ జరిగింది. ఈ కన్వర్జెన్సీ మీటింగ్లో అగ్రికల్చర్ ఏ డి జగన్మోహన్ , వ్యవసాయ అధికారి టీ. భార్గవి , వెలుగు ఏపీఎం ప్రసాదరావు సిబ్బంది అందరూ కలిసి 2025 ప్రణాళిక ఏ విధంగా చేయాలి రైతులకు ఇందులో ఏ విధంగా భాగస్వామ్యం చేయాలి అన్నదాని పైన తగు సలహాలు సూచనలు ఇస్తూ రాబోకాలంలో ప్రకృతి వ్యవసాయం ఒక ఉద్యమంగా గ్రామస్థాయిలో వెళ్లాలని పిలుపునిచ్చారు.నేలతల్లి వీడియో వేసి చూపించారు.సప్త సూత్రాలు, సార్వ త్రిక సూత్రాలు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ట్రైనర్స్ రమణ దుర్గా ప్రసాద్ చిట్టిబాబు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది విఓఏలు , ఓ బి లు పాల్గొన్నారు.

## వంగరలో వాహనాల తనిఖీలు

**వంగర, మార్చి 15(వార్త):** వంగర మండల కేంద్రంలో విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో శనివారం నాడు ఎస్సై షేక్ శంకర్ దర్శకత్వంలో వాహన చోదకులకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ వి లు ప్రసాద్, సన్యాశి నాయుడు తదితరులు ఉన్నారు.



# గ్రామాల శుభ్రతకే స్వచ్ఛాంధ్ర స్వచ్ఛదివస్

**-ఎమ్మెల్యే గొండు శంకర్**



**శ్రీకాకుళం, మార్చి 15(వార్త):** గ్రామీణ ప్రాంతాలు పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్య లోపంవల్ల , పరిసరాలు పరిశుభ్రత ఉంచేందుకు ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛదివస్ కార్యక్రమాన్ని రూపొందించిందని ఈ కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాలు పట్టణ ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపకరిస్తుందని శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ తెలిపారు. శనివారం శ్రీకాకుళం రూరల్ మండలం, కిష్టప్ప పేట, సింగుపురం మార్కెట్, గార మండలం వమరవెల్లి డైట్ కళాశాల, శ్రీకాకుళం పట్టణంలోని సాయి నగర్ కాలనీ, ప్రాంతాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే అంటు వ్యాధులు బారిన పడకుండా, ఆరోగ్యవంతమైన వాతావరణం కల్పించుకోవచ్చునని, మునిసిపల్ సిబ్బందితోపాటు, పారిశుధ్ధ్య సిబ్బందికి ప్రజల సహకారం తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్యం ఎంతో మెరుగవుతుందని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాలుపంచుకొని సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సిబ్బంది సచివాలయ సిబ్బంది, డైట్ కళాశాల సిబ్బంది, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## స్వర్ణభారతిలో విద్యార్ధులకు అవగాహన



**ఇచ్ఛాపురం, మార్చి 15(వార్త):** స్థానిక స్వర్ణ భారతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్ధులకు , ఏ వో నవీన విద్యార్ధులకు పలు సూచనలు సలహాలు ఇచ్చి ఎలా పరీక్షలకు సన్నద్ధం అవ్వాలో తెలిపి విద్యార్ధులకు శుభాకాంక్షలు తెలియజేశారు మరియు ఈ కార్యక్రమంలో విద్యార్ధులు తల్లిదండ్రులు మరియు స్కూల్ ప్రిన్సిపాల్ బర్ల లీలా రాణి, మరియు జూనియర్ ,డిగ్రీ ప్రిన్సిపాల్ లు జయప్రకాష్, సందీప్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## మహిళల సౌకర్యార్ధం పింక్ టాయిలెట్స్

**శ్రీకాకుళం, మార్చి 15(వార్త):** శ్రీకాకుళంలోని డే అండ్ నైట్ జంక్షన్ వద్ద, ఏడు రోడ్లు జంక్షన్ వద్ద ఉన్న జిల్లా గ్రంథాలయంలో , ఉమెన్స్ కాలేజీలో పింక్ టాయిలెట్లు ఏర్పాటుకు శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మా ట్లాడుతూ పబ్లిక్ ప్రాంతాల్లో మహిళలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా టాయిలెట్ ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా జిల్లా గ్రంథాలయం వద్ద వివిధ ప్రాంతాల నుంచి ఈ కార్యాలయానికి సమాచారం కోసం వస్తుండడం వల్ల వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ టాయిలెట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఉమెన్స్ కాలేజీలో మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసే దిశగా ఈ టాయిలెట్స్ నిర్మాణం జరుగుతాయని తెలిపారు. ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పన దిశగా పనిచేస్తుందని, తెలిపారు. ఈ కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు పొట్టి శ్రీరాములు జయంతి

**శ్రీకాకుళం, మార్చి 15(వార్త):** అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి వేడుకలు స్థానిక పాత బస్ స్టాండ్ పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శనివారం పేర్కొన్నారు. ఈ నెల 16వ తేదీన స్థానిక పాత బస్ స్టాండ్ పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఉదయం 10 గంటలకు అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తామన్నారు.

## షిరిడి సాయిబాబా ఆలయ వార్షికోత్సవం




**వంగర, మార్చి 15(వార్త):** మడ్డువలస ప్రాజెక్టు కుడి కొండపై వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా 19వ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో చుట్టుపక్క ప్రాంతాలు భక్తులు పాల్గొని ఆయనకు ప్రీతికరమైన పూజలు చేపట్టి బాబా ఆశీస్సులను పొందారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆలయానికి వచ్చిపోయే భక్తులకు అన్న సమారాధన ఏర్పాటు చేశారు.

## పలాస కమిషనర్ పనితీరుపై ప్రశంసల జల్లు

**పలాస, మార్చి 15(వార్త):** పలాస-కాశీబుగ్గ జంట పట్టణాలలో జరిగిన "స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర" కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖామాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు అచ్చెన్నాయుడు, పలాస శాసనసభ్యులు గౌతు శిరీష, ఇటీవలే శ్రీకాకుళం జిల్లా ప్రత్యేక అధికారిగా నియమితులైన సీనియర్ ఐఏఎస్ అధికారి శశిభూషణ కుమార్, రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ, పంచాయతీరాజ్ అండ్ ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ వారు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్ ఖాన్, జిల్లా పోలీస్ సూపరిండెంట్ మహేశ్వర రెడ్డి, మున్సిపల్ చైర్మన్ శ్రీ బల్ల గిరిబాబు, జిల్లాస్థాయి అధికారులు పాల్గొని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వలన కలిగే దుష్ప్రభావాలను వివరించి, ప్రజలు ప్లాస్టిక్ ను వాడకూడదని ఉద్బోధించారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర మంత్రులు మాట్లాడుతూ గత ఆరు నెలలుగా మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు పాలనాపరంగా తీసుకుంటున్న అన్ని చర్యలు బాగున్నాయని, ఈ చర్యలతో పురపాలక సంఘంలో శానిటేషన్ మెరుగుపడిందని, అలాగే అభివృద్ధి కార్యక్రమాలలో కూడా పురపాలక సంఘం శరవేగంగా అభివృద్ధి చెందే విధంగా పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నారని పేర్కొంటూ కమిషనర్ ని ప్రశంసలతో ముంచెత్తుతూ, కమిషనర్ వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని పేర్కొన్నారు.



# నేడు, రేపు ఏపీపీఎస్సీ పరీక్షలు

**-ఎఫ్ఆర్ఓ పరీక్షకు 546 మంది అభ్యర్థులు**

**-ఎన్టీఆర్ వైద్య యూనివర్సిటీలో జూనియర్ అసిస్టెంట్ల పరీక్షకు 152 మంది అభ్యర్థులు**

**-పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి**

**-జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు**



**శ్రీకాకుళం, మార్చి 15(వార్త):** ఏపీపీఎస్సీ పరీక్షలు నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయంలోని డిఆర్ఓ చాంబర్ లో ఎపిపిఎస్సీ పరీక్షలు ఈ నెల 16 నుండి 17 వరకు నిర్వహణ పై సంబంధిత అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫారెస్టు రేంజ్ అధికారి పరీక్షకు 546 మంది హాజరు కానున్నారని, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ లో ఖాళీగా ఉన్న జూనియర్ అసిస్టెంట్లకు 152 మంది అభ్యర్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఉదయం 8 నుండి 9 గంటల వరకు మాత్రమే (గ్రేస్ పిరియడ్ తో కలిపి) పరీక్షా కేంద్రాలకు అనుమతిస్తారని చెప్పారు. అభ్యర్థులు తమ వెంట హాల్ టికెట్ తో పాటు ఏదైనా ఒక గుర్తింపు కార్డులు తీసుకురావాలని పేర్కొన్నారు. పరీక్షలో మైనస్ మార్కులు ఉంటాయని, అభ్యర్థులు సరిగా చూసుకోవాలని వివరించారు. ఫారెస్టు రేంజ్ అధికారుల పరీక్ష ఒక పూట మాత్రమే ఉంటుందన్నారు. ఎన్టీఆర్ యూనివర్సిటీలో జూనియర్ అసిస్టెంట్లకు ఒక్క కోర్ కళాశాలలో మాత్రమే పరీక్షలు జరుగుతాయని, ఉదయం 9.30 నుండి 12 గంటల వరకు ఉంటుందని, మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5 గంటల వరకు ఉంటుందని ఎపిపిఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ కె. శ్రీనివాసరావు వివరించారు. మధ్యాహ్నం పరీక్షకు 1.00 గంట నుంచి 2 గంటల వరకు మాత్రమే (గ్రేస్ పిరియడ్ తో కలిపి) పరీక్షా కేంద్రంలో అనుమతిస్తారని వివరించారు. పిహెచ్ అభ్యర్థులు ఉంటే వారికి స్క్రైబ్ ను అనుమతించాలని, మొబైల్ అనుమతించరాదని, ఇన్విజిలేటర్లు వద్ద కూడా మొబైల్ వుండరాదని చెప్పారు. ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావద్దని చెప్పారు. శ్రీ వెంకటేశ్వర కళాశాల, శ్రీ శివాని ఇంజనీరింగ్ కళాశాల, కోర్ కళాశాలలో ఎఫ్ఆర్ఓ పరీక్షలు ఆన్ లైన్ లో జరుగుతాయన్నారు. హాల్ టికెట్ లలో ఉన్న సూచనలు అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలని కోరారు. పరీక్ష కేంద్రాలు వద్ద ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఎపిఈపీడిసియల్ ఎఈని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎపిపిఎస్సీ సెక్షన్ ఆఫీసర్ మల్లిఖార్జున రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ అధికారి, ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్, సెక్షన్ ఇన్చార్జ్ లు, తదితరులు పాల్గొన్నారు.

# హక్కులపై అవగాహనతోనే స్థిరమైన జీవనశైలి

**-మోసాన్ని ప్రశ్నించేతత్వం కలిగి ఉండాలి**

**-వినియోగదారుల వ్యవహారాల న్యాయమూర్తి రఘుపాత్రుని చిరంజీవి**

**శ్రీకాకుళం, మార్చి 15(వార్త):** వినియోగదారులకు చట్టంపై అవగాహనతోనే స్థిరమైన జీవనశైలి సాధ్యమని వినియోగదారుల వ్యవహారాల న్యాయ మూర్తి రఘుపాత్రుని చిరంజీవి అన్నారు. పౌర సరఫరాలు, సంబంధిత శాఖల ఆధ్వర్యాన శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (బాలురు) సెమినార్ హాలులో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి బగాది రామ్మోహన్ రావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిధులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి వినియోగదారుల వ్యవహారాల కమీషన్ చైర్మన్, న్యాయమూర్తి రఘు పాత్రుని చిరంజీవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో కమీషన్ చైర్మన్, న్యాయమూర్తి మాట్లాడారు. వినియోగదారుల కొరకు స్థిరమైన జీవనశైలికి కేవలం మార్పు పై మాట్లాడుతూ వినియోగ దారులు స్థిరమైన జీవనశైలి పై అవగాహన కలిగివుండాలన్నారు. వినియోగదారులు జరుగుతున్న మోసాన్ని ప్రశ్నించేతత్వం కలిగి ఉండాలన్నారు. ప్రశ్నించిన నాడే మన హక్కులను మనం కాపాడుకోగలం అన్నారు. వినియోగదారుల చట్టానికి సంబందించిన పలు సూచనలు అందజేశారు. ఈరోజు తెలుసుకున్న విషయాలను బైటకు వెళ్లిన తరువాత పలువురితో పంచుకోవాలన్నారు. ప్రశ్నించిన తత్వం అవసరం అన్నారు. సమస్య పరిష్కారానికి అంతిమ విజయం వరకు పోరాడాలన్నారు. ప్రతీ ఒక్కరూ ఈ ఫ్లాట్ఫర్మ్ పై కొనుగోలు చేస్తున్నారు దీనిపై చాలామందికి అవగాహన లేదన్నారు. వినియోగదారుల ఫోరం సభ్యులు బగాది రామ్మోహన్ రావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికి వినియోగపడే చట్టం ఒక్క వినియోగదారుల చట్టమే అన్నారు. చట్టానికి పదునుపెట్టి పలు మార్పులు చేయడం జరుగుతుందన్నారు.

చట్టంలో అనేక రకాల సెక్షన్ లు ఉన్నాయన్నారు. జిల్లాలో జరిగిన మోసాలు జిల్లాకే పరిమితం అయి ఉండేదని, నేడు ప్రపంచంలో ఎక్కడ అన్యాయం జరిగినా అడిగే హక్కు ఉందన్నారు. విద్యార్థులకు దీనిపై అవగాహనా అవసరమన్నారు. జిల్లా పౌర సరఫరాల అధికారి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి ఒక్క పౌరుడు వినియోగదారుడు ఎవ్వరు ఎక్కడా హక్కులు కోల్పోకూడదు అన్నారు. స్థిరమైన జీవనశైలికి కేవలం మార్పు పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు. అంటే మనం మంచి జీవితాన్ని కొనసాగించాలని అందుకు మనం తప్పక మొక్కలు నాటి, ప్లాస్టిక్ వాడకం విడిచినరోజు మనందరికి మంచి వాతావరణం అందుతుందని, అలాగే మీకు నిత్యావసర సరుకులు అందకపోతే ఫిర్యాదు చేయాలన్నారు. సరుకులు అందించడంలో ఎటువంటి మోసం జరిగిన తెలియజెస్తే సత్వరం చర్యలు చేపట్టి అక్రమాన్ని అరికట్టడం జరుగుతుందన్నారు. గ్యాస్ సరఫరా సమయంలో అధిక చార్జీలు వసూలు చేస్తే ఫిర్యాదు చేయండి మన హక్కులను మనమే కాపాడుకోవాలన్నారు. ఔషధ నియంత్రణ అధికారి చంద్రరావు , మాట్లాడుతూ మందులు కొనే సమయంలో తప్పక రసీదు పొందాలి, అలాగే డాక్టర్ ప్రిస్క్రిప్షన్ తోనే మందులు కొనుగోలు చేయాలన్నారు. ఇటువంటి చట్టం పై విద్యార్ధులకు మంచి అవగాహన కల్పించాలన్నారు. లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ శంకర్ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ కొనుగోలు చేసిన ప్రతి వస్తువు పైన ఎక్స్పైర్ డేట్, ధర తప్పక పరిశీలించాలన్నారు. కొనుగోలుదారుడు ప్రశ్నించేతత్వం కలిగి ఉండాలన్నారు. ఎలక్ట్రానిక్ కాటాతో జరిగే మోసాలు ప్రాక్టికల్ గా వివరించారు. అలాగే కొనుగోలు మీసాలపై మీకు ఎటువంటి అనుమానాలు ఉత్పన్నమైతే వెంటనే సంప్రదించాలాన్నార. వినియోగదారులు వారికి ఉన్న హక్కులు వినియోగించు కోవాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురి అనుమానాలు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆహార భద్రత అధికారిణి కె. లక్ష్మి, వైద్య ఆరోగ్య శాఖ, ఇతర శాఖల అధికారులు, సమాజ సేవకులు హరికా ప్రసాద్, ఎఎస్ఆర్ఎ ప్రెసిడెంట్ గంజి ఆర్. ఎజ్రా, వేదమాత ఎంటర్ ప్రైజెస్ ప్రతినిధి వాసు, వినియోగ దారుల ప్రధాన కార్యదర్శి నర్సింగ రావు, ప్రభుత్వ బాలుర కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం వి సత్యనారాయణ, స్వచ్ఛంధ సంస్థలు తదితరులు పాల్గొన్నారు.




## స్వచ్ఛాంధ్రలో ఎమ్మెల్యేతో విభూది

**శ్రీకాకుళం టౌన్, మార్చి 15 (వార్త):** గామీణ, పట్టణ ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శనివారం శ్రీకాకుళం నగరంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే అంటు వ్యాధులు బారిన పడకుండా, ఆరోగ్యవం తమైన వాతావరణం కల్పించుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సిబ్బంది సచివాలయ సిబ్బంది, డైట్ కళాశాల సిబ్బందితో పాటు టీడీపీ నేత విభూది సూరిబాబు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



* మహిళల రక్షణకు.. శక్తి బృందాలు * ఆరుగురు సిబ్బందితో ఐదు బృందాలు
* ఎస్ఐ స్థాయి అధికారి పర్యవేక్షణ * పది నిమిషాల్లో రక్షణ కల్పించడమే ఈ టీం లక్ష్యం
* మహిళా పోలీసులచే డ్రోన్ కెమెరాల వినియోగం * ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి
*శక్తి పెట్రోలింగ్ వాహనాలు ప్రారంభం

# ఫిర్యాదు చేసిన పది నిమిషాల్లోనే.. రక్షిస్తాం




**శ్రీకాకుళం క్రైం, మార్చి 15 (వార్త):** ఆపదలో ఉన్న మహిళలు శక్తి యాప్ ద్వారా సమాచారం అందించిన పది నిమిషాల్లో రక్షించడమే లక్ష్యంగా శక్తి టీమ్ సిబ్బంది విధులు నిర్వర్తిస్తారని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి అన్నారు. మహిళలు భద్రత, రక్షణకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందుబాటులోకి తీసుకువచ్చిన శక్తి యాప్ ద్వారా ఆపద సమయంలో మహిళలు, బాలికలను రక్షించేందుకు వీలుగా శక్తి బృందాలు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో జిల్లాలో శక్తి బృందాలకు కేటాయించిన 30 శక్తి పెట్రోలింగ్ వాహనాలను శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో మహిళ పోలీసు అధికారులు లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ శక్తి యాప్ ద్వారా ఆపద సమయంలో మహిళలు, బాలికలు రక్షించేందుకు తక్షణమే స్పందించి చేరుకునేందుకు వీలుగా శక్తి బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆరుగురు పోలీసు సిబ్బందితో (మహిళ, పురుషుల) ఐదు శక్తి బృందాలు ఏర్పాటు చేశామని, ఒక్కొక్క బృందానికి ఎస్సై స్థాయి అధికారి పర్యవేక్షణలో పనిచేస్తారని తెలిపారు. జిల్లాలో ఉన్న మూడు సబ్ డివిజన్ లకు ఒక్కొక్క సబ్ డివిజన్‌కి ఒక్కొక్క శక్తి టీం కేటాయిస్తూ, శ్రీకాకుళం పట్టణానికి అదనంగా రెండు శక్తి టీములు కేటాయించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మరికొన్ని శక్తి టీములు పెంచుతామని తెలిపారు. అందరికీ శక్తి పెట్రోలింగ్ వాహనాలు అందించిన క్రమంలో ఈ రోజు 30 శక్తి పెట్రోలింగ్ వాహనాలను లాంఛనంగా ప్రారంభించామన్నారు. శక్తి యాప్ ద్వారా ఫిర్యాదు అందిన వెంటనే, డయల్ 112 కాల్స్‌ను దగ్గరలోని పోలీస్ స్టేషన్‌కు సమాచారం చేరవేస్తే సిబ్బంది తక్షణమే స్పందించి పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి పది నిమిషాల్లో వెళ్లి వారికి తక్షణ సహాయం, సహకారం అందిస్తారన్నారు. ఈ శక్తి టీం సిబ్బంది పబ్లిక్ ప్రదేశాలు, మార్కెట్, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్లు, పార్కులు తదితర ప్రదేశాల్లో విధులు నిర్వహిస్తు అందుబాటులో ఉంటారని తెలిపారు. సామాజిక మాధ్యమాల వేదికగా మహిళలు, బాలికలపై తప్పుడు ప్రచారం, ముఖ మార్ఫింగ్, అసభ్యకరమైన ఫోటోలతో వేధింపులకు గురి చేసిన వారిని గుర్తించి చట్ట ప్రకారం శిక్షలు తీసుకోవడంతో పాటు కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. సంకల్పం కార్యక్రమం పేరుతో జిల్లాలో ఉన్న ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారులు సిబ్బంది గ్రామస్థాయిలో సందర్శించి శక్తియాప్ యొక్క ఆవశ్యకత, ప్రాధాన్యత గురించి విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి కళాశాల పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్‌పై పోలీస్ సిబ్బంది, నైపుణ్యం గల శిక్షకులతో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. ప్రతి మహిళ , బాలికలు మీ ఫోన్లో ప్లే స్టోర్‌లో శక్తి యాప్‌ను డౌన్లోడ్, ఇన్స్టాల్, రిజిస్ట్రేషన్ చేసుకుని వ్యక్తిగత వివరాలు ఫోన్లు నెంబర్లు నమోదు చేసుకొని అత్యవసర సేవలు పొందాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ కేవీ రమణ, డీఎస్పీలు వివేకానంద్, శేషాద్రి, సీఐలు పైడిపు నాయుడు, ఈశ్వరరావు, ఎం.అవతారం, ప్రసాద్ రావు, సత్యనారాయణ, త్రినేత్రి, ఆర్ఐ నర్సింగరావు, మహిళ ఎస్సైలు ప్రవల్లిక, హైమావతి, స్వర్ణలత, ఎస్సైలు, మహిళా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు



# ప్లాస్టిక్ రహిత పలాస మా లక్ష్యం

☞ కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ☞ ఆఫ్‌షోర్ నిర్మాణం పూర్తి చేస్తాం ☞ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ☞పలాస-కాశీబుగ్గలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**పలాస, మార్చి 15 (వార్త):** వాతావరణంలో చోటుచేసుకుంటున్న తీవ్రమైన మార్పులకు ప్రధాన కారణం మనమేనని, మనం విచ్చలవిడిగా వాడి పారేసే ప్లాస్టిక్ భూతంలా మారి పర్యావరణాన్ని నాశనం చేస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి, ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలని కోరారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలోని జీడిపిక్క బొమ్మ సెంటర్లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పలాసను వ్యాపార, విద్యా కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. రూ.120 కోట్లతో పూండి-డోల రోడ్డు, పలాసలో కేంద్రీయ విద్యాలయం, విమానాశ్రయం, రూ.48 కోట్లతో రైల్వే ఓవర్ బ్రిడ్జి వంటి అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. పలాస చాలా చైతన్యవంతమైన ప్రాంతమని, ఇక్కడి ప్రజలకు ఏ కష్టం వచ్చినా తమ కుటుంబం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూపకల్పన చేశారని, అన్ని గ్రామాలు, పట్టణాలు, నగరాలు పరిశుభ్రత పట్ల చిత్తశుద్ధిని నిరూపించుకుంటున్నాయని అన్నారు. పలాస-కాశీబుగ్గ మంచి నీటి కష్టాలు తీర్చేందుకు ఆఫ్‌షోర్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేస్తామని, దీనికి రూ.90 కోట్లు ప్రస్తుత బడ్జెట్లో కేటాయించామని చెప్పారు.



పలాస రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి 100 శాతం నిధులు కేంద్రం నుంచే తీసుకురావడంలో కృషి చేసిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడును అభినందించారు. జిల్లా ప్రత్యేక అధికారి శశి భూషణ్ కుమార్ మాట్లాడుతూ, జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులతో కలిసి రోడ్ మ్యాప్ రూపొందిస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ, ప్రతి ఇల్లు, ప్రతి వీధి శుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడం సాధ్యమవుతుందని చెప్పారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ, వేసవిలో మున్సిపాలిటీకి నీటి కష్టాలు తీర్చిన మంత్రులకు, జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని అన్నారు. కార్యక్రమంలో భాగంగా, మంత్రులు ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. పలాస సీహెచ్‌సీ ఎదుట ఉన్న రోడ్డును శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఎస్పీ కెవి మహేశ్వర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, ఆర్డీవో గ్రంధి వెంకటేష్, డీఆర్‌డీఏ పీడీ కిరణ్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి భారతి సౌజన్య, మున్సిపల్ కమిషనర్ ఎన్.రామారావు, టీడీపీ నాయకులు పి.విఠల్, లొడగల కామేశ్వరావు, బడ్డ నాగరాజు, సప్ప నవీన్, డొక్కరి శంకర్, దువ్వాడ శ్రీకాంత్, గురిటీ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డయాలసిస్ యూనిట్లు ప్రారంభం

పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో గల కిడ్నీ రీసెర్చ్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎనిమిది డయాలసిస్ యూనిట్లు, ఒక ఎక్స్-రే యూనిట్‌ను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు శనివారం ప్రారంభించారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసిఎల్) సిఎస్ఆర్ నిధులతో రూ. 67.50 లక్షల విలువైన ఎనిమిది డయాలసిస్ యూనిట్లు, ఆంధ్ర వైద్య కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఉత్తర అమెరికా, గౌతు లచ్చన్న బలహీన వర్గాల సంస్థ 'గ్లో' వారి ఆర్థిక సహకారంతో రూ. 15 లక్షల విలువైన మరో రెండు డయాలసిస్ యూనిట్లు ప్రారంభించారు. అనంతరం మంత్రులు మాట్లాడుతూ పలాస-కాశీబుగ్గ ప్రాంతంలోని కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. డయాలసిస్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తప్పుతుందని తెలిపారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కారం

**-ఎమ్మెల్యే గొండు శంకర్**

**శ్రీకాకుళం, మార్చి 15(వార్త):** నియోజకవర్గంలో ప్రజలు వారి సమస్యలను నేరుగా తమ దృష్టికి తేవాలని సమస్య పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నామని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. శనివారం తన క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు శ్రీకాకుళం గార శ్రీకాకుళ పట్టణంలోని ప్రజలు నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులు సంప్రదించి సమస్య పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేస్తామని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. కూటమి ప్రభుత్వములో ప్రజా సమస్యలకే పెద్దపీట వేస్తున్నామని, ఎవరికి ఏ సమస్య వచ్చినా నిరభ్యంతరంగా వారి సమస్యలను తెలపవచ్చని తక్షణమే చర్యలకు ఆదేశాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని, సమస్యలు పరిష్కారం వెంటనే జరుగుతుందని తెలిపారు. సమస్యలు పరిష్కరించడంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు ఈ ప్రజా దర్బార్ కు అధిక సంఖ్యలో ప్రజల వచ్చి సమస్యలపై వినతులు సమర్పించారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి

**ఇచ్ఛాపురం, మార్చి 15(వార్త):** పురపాలక సంఘంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ రమేష్ ఆద్వర్యంలో గాంధీ పార్క్ నందు మెగా క్లీన్ డ్రైవ్ చేపట్టడం జరిగినది. ఇందులో భాగంగా గాంధీ పార్క్ నందు వ్యర్థాలను మార్నింగ్ వాకర్స్ స్వచ్చందంగా ఏరివేసి, శుభ్రపరిచారు. అనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. మరియు మున్సిపల్ కార్యాలయం లో మున్సిపల్ చైర్పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, మెప్మా సిబ్బంది ఏర్పాటు చేసిన నిషేదించిన, ప్రత్యామ్నాయ వస్తువుల ఎగ్జిబిషన్ ను సందర్శించి, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వినియోగించనని సంతకం చేశారు. అనంతరం స్వయం సహాయక సభ్యులకు క్లాత్ బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేదంపై భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

**ఆమదాలవలస, మార్చి 15(వార్త):** రోజురోజుకు పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్న పాలిథిన్ కవర్లను వినియోగాన్ని తగ్గిద్దామని పర్యావరణాన్ని కాపాడేందుకు జూట్ ఆధారిత బ్యాగులను వినియోగిద్దామని పురపాలక సంఘం కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్ తెలిపారు. శనివారం పురపాలక సంఘం కార్యాలయంలో చిరు వ్యాపారులకు, మహిళా స్వయం శక్తి సంఘాల సభ్యులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాల్తిన్ కవర్లు వినియోగం వల్ల పర్యావరణానికి కానే కాకుండా భూమిలో ఎప్పటికీ కలియవని వీటివల్ల భూసారం దెబ్బతిని పంటలు పండకుండా ఉండేందుకు ప్రమాదం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ మార్కెట్కి వెళ్లేటప్పుడు చేతి బ్యాగులు పట్టుకు వెళ్లాలని కోరారు. ప్రభుత్వం జూట్ తో తయారుచేసిన బ్యాగులను అందుబాటులో తీసుకొస్తుంది అన్నారు.



ఈ బ్యాగులకు తయారీకి మహిళా సంఘాల సభ్యులకు శిక్షణ అందించడంతో పాటు తయారుచేసిన జూట్ బ్యాగులను విక్రయించేందుకు మార్కెట్ సౌకర్యం కల్పిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ దేశ పౌరునిగా తమ వంతు బాధ్యతగా పాలతిన్ వినియోగాన్ని తగ్గించుకోవాలని స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ సాధన దిశగా పాటుపడాలని పిలుపునిచ్చారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్లాస్టిక్ వస్తువులను దూరంగా ఉంచుతూ పునర్వినియోగమైన జూట్ తయారీ సంచులు వస్తువులను వినియోగిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. పర్యావరణాన్ని కాపాడే దిశగా జూట్ తో తయారైన బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తమ్మినేని గీత పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సంపదరావు మురళీరావు, బోర గోవిందరావు రెడ్డి రాంబాబు, బోయిన సునీత, పాతిన రమణ మూర్తి, నాగళ్ళ మురళి, మున్సిపల్ ఆర్ ఐ టి.గోవిందరావు, మెప్మా సిబ్బంది రాజేష్, శ్రీనివాసరావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**వంగర, మార్చి 15(వార్త):** ప్రతీ ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి, పరిశరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల కేంద్రం వంగరలో మండల అధికారులు ప్రతిజ్ఞ చేసి ర్యాలీ నిర్వహించారు. శనివారం వంగర లో ఎంపీడీవో ఎల్.త్రినాథరావు, తహసీల్దార్ డి.ధర్మరాజు,మండలవ్యవసాయాధికారి తట్టికోట కన్న బాబు, ఏ పీ ఎం టి.మంగమ్మ హెల్త్ సిబ్బంది ర్యాలీలో పాల్గొన్నారు.ఈర్యాలీ వంగర గ్రామంలో చేపట్టి ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలనిపరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉందంటూ వారు నినాదాలు చేశారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర జిల్లా కార్యక్రమంలో భాగంగా ఎంపిడిఓ త్రినాథ రావు,తహసీల్దార్ డి.ధర్మరాజు, ఏ ఓ కన్నబాబులుమాట్లాడుతూ, ప్రభుత్వం స్వచ్ఛంధ్రా , స్వచ్ఛ డివాస్ రూపకల్పన చేశారని పేర్కొన్నారు. అన్ని గ్రామాలు, పట్టణాలు, నగరాలు పరిశుభ్రత పట్ల చిత్తశుద్ధిని నిరూపించుకొవాలని వారు కోరారు. అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛదివస్ కార్యక్రమాన్ని నిర్వహించనునట్లు ఈ మేరకు ప్రభుత్వం సంకల్పించింద ని వారు తెలిపారు. కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అంతటా చేపట్టాలన్నారు.విజయవతంగా నిర్వహించేందు తగిన శ్రద్ధ చూపాలన్నారు. నెల కొకటి చొప్పున 12మాసాలకు 12 టీ మ్లతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్యక్రమాన్ని క్యాంపెయిన్ మోడ్లో నిర్వహించాలని సూచించారు. ప్రతి ఇల్లు, ప్రతి వీధి శుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. వంగర వీధుల్లో చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. తహసీల్దార్ కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయలు వద్ద ఎదుట చెత్తా చెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు.







## రోడ్డు ప్రమాదంలో కార్మికుడి మృతి

ఇచ్చాపురం, మార్చి 15,( వార్త) మండలం కొలిగం ప్రాంతానికి చెందిన గణేష్ బ్రిక్ ఇండస్ట్రీ బట్టి కార్మికుడు శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు రూరల్ ఎస్ ఐ ఈ. శ్రీనివాస రావు చెప్పారు .బీహార్ కి చెందిన రాధే శ్యామ్ అనే వ్యక్తి మరో వ్యక్తితో కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా కొలిగాం పాయి తారి మధ్యలో కరెంట్ స్తంభాన్ని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు .కేసును రూరల్ ఎస్ ఐ శ్రీనివాసరావు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వంగరలో పదో తరగతి పరీక్షలకు మూడు కేంద్రాలు ..447మంది విద్యార్థులు

**వంగర, మార్చి 15(వార్త):** వంగర మండలంలోని మూడు సెంటర్ల లో 447 మంది పదవతరగతి విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నట్లు మండల విద్యాశాఖాధికారి 2 జగదీశ్వరి తెలిపారు.శనివారంఆమె మద్దువలస అంబేద్కర్ గురుకుల కాలేజీ , వంగర హై స్కూల్లో పరీక్షా సెంటర్ల రూం లను ఆమె పరిశీలించారు.అనంతరం ఆమెస్థానిక విలేఖర్లతో మాట్లాడారు.వంగర మండలకేంద్రం హై స్కూలు, ఎం.సీతారాంపురం హై స్కూల్,మద్దువలస బి ఆర్ అంబేద్కర్గురుకుల పాఠశాలలో విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు.వంగర హై స్కూల్లో వంగర హై స్కూల్,మాస్టర్ మైండ్స్ హై స్కూల్ విద్యార్థులు, వంగర కస్తూరీ బా బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు, వంగర ఆర్ సీ ఎం స్కూల్ విద్యార్థులు కలిసి మొత్తం 189 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయ నున్నట్లుపేర్కొన్నారు.అదేవిదంగా ఎం.సీతారాంపురం హై స్కూల్లో ఆస్కూల్ విద్యార్థులు, వీవీ ఆర్ పేట, కొప్పర విద్యార్థులు కలిసి 114 మంది విద్యార్థులు 10 వతరగతి పరీక్షలకు హాజరు కానున్నట్లు వివరించారు.అంతే కాకుండా మద్దువలసడాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల సెంటర్లో ఆ స్కూల్ విద్యార్థులు,మండలంలో అరసాడ హై స్కూల్ , రేగిడి మండలం నకు చెందిన కందిశహై స్కూల్ 176మంది టెన్త్ క్లాస్ విద్యార్థులు పరీక్షలు వ్రాయ నున్నట్లు ఆమె తెలియజేశారు.



## బ్రాహ్మణతర్లా హైస్కూల్లో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర




**పలాస, మార్చి 15(వార్త):** పలాస మండలంలోని, బ్రాహ్మణతర్లా,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని జాతీయ హరిత దళ క్లబ్, జూనియర్ రెడ్ క్రాస్ క్లబ్ లు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముందుగా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసి, అనంతరం పాఠశాలకు వచ్చే రహదారికి ఆనుకుని ఉన్న పాత్రుని కోనేరు తోవలో ఇరువైపులా ఉన్న చెత్తను ఉపాధ్యాయులు, విద్యార్డులు ఉపాధి హామీ పథక సిబ్బంది తో కలిసి తొలగించి అనంతరం బోగన్ విలియా ( కాగితం పూలు) మొక్కలు నాటారు. ఆ తరువాత పాఠశాల లోపల ఉన్న చెత్తను ఏరి.. చేతులు శుభ్రపరచడం, తడి - పొడి చెత్తను వేరుచేయడం, వాటిని తిరిగి ఉపయోగించడం తదితర అంశాలు పైన విద్యార్థులకు అవగాహన కలిపించారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు ఎస్వీ రమణారావు, ఎన్జీసీ క్లస్టర్ సమన్వయకర్త కొయ్యల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరగగా, ఉపాధ్యాయ సిబ్బంది ఈశ్వర రావు, పద్మలోచనం, శివప్రసాద్, కిషోర్, రజని కుమారి, జ్యోతమ్మ, అరుణకుమారి, క్రిష్ణవేణి, చిన్నారావు, లక్ష్మి భాయి, విష్ణాచారి, జనార్ధన, రవితేజ, కోటేశ్వరరావు, తులసీరాణి పాల్గొన్నారు.

## రసాయనాలు వద్దు.. కషాయాలే ముద్దు

**-వెలుగు ఏపీఎం పైడి కూర్మారావు**

**మందస, మార్చి 15(వార్త):** గ్రామీణ ప్రాంతంలో రైతులందరికీ వచ్చే ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ ప్రకారం అవగాహన కల్పించి నేల తల్లి ఆరోగ్యం పాడు చేసే రసాయనాలు వద్దని, ప్రకృతిలో దొరికే కషాయాలే ముద్దు అని వెలుగు ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు రైతులకు అవగాహన కల్పించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజల భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయ అవగాహనా కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు. నేల స్వభావాన్ని బట్టి సేంద్రీయ పద్ధతిలో పశువుల ఎరువు, పెంటగత్తము, కుళ్ళిన ఆకులు వ్యవసాయ వ్యర్థాలతో తయారైనా కంపోస్టును ఉపయోగిస్తూ ఘనజీవామృతం, జల జవామృతాలను ఉపయోగించి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని వివరించారు. పంటలకు వచ్చే చీడపీడల నివారణకు రసాయన క్రిమిసంహారక మందులు ఉపయోగించకుండా గోమాత్రం, వేప ఆకులు తదితర మిశ్రమాలతో తయారు చేసిన కషాయాలను ఉపయోగించవచ్చని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ రామకృష్ణ, శ్రీరామ్ కుమార్ , మండల వ్యవసాయ అధికారి నాగరాజు, ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో పాటు గ్రామ సంఘాల ప్రతినిధులు వీవోఏలు, క్లస్టర్ కోఆర్డినేటర్లు, ఏ.పీ.సీ.ఎన్.ఎఫ్. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మొక్కలను సంరక్షించాలి



**సంతబొమ్మాళి, మార్చి 15 ( వార్త) :**
పర్యావరణ పరిరక్షణకు మొక్కలను నాటడమే కాదు సంరక్షించాలని డిఎం అండ్ హెచ్ ఓ బాలమురలీకృష్ణ అన్నారు. శనివారం నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి ప్రతిరోజు ఎంతమంది ఓపికి వస్తున్నారు, కాన్పుల వివరాలు, మందుల వివరాలు అడిగి తెలుసు కొని పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో ఎడిషనల్ డి ఎం అండ్ హెచ్ ఓ శ్రీకాంత్, వాన సురేష్ కుమార్, డాక్టర్ పరిమళ, సిబ్బంది ఉన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546